


శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

# శ్రమతో సేవ – సేవతో కైవల్యం మాసపత్రిక


వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్

ఎడిటర్: గొర్తి సాయి సుబ్రహ్మణ్యం

**నేపథ్యం: మహాత్ముల సన్నిధి ప్రాశస్త్యం**

సంపుటి: 01 సంచిక:10

30-April-2018


శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ – సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యము గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి వాచా బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంధ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.


**గమనిక** : ఎవరైనా ఈ e-magazine లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail  చేయగలరు


**శ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం**

https://drive.google.com/file/d/1FxrDjVDxXOyPbfdSaClReaqp-dq6GMUk/view?ts=5ae498fb

స్వామి సన్నిధిలో ఉండవలసిన కృతజ్ఞత, నామస్మరణ గుర్తు చేస్తూ వానితో మన జీవితాలను ఎలా సద్వినియోగం చేసుకోవాలో తెలుపుతున్నారు. స్వామి/ భగవంతుని కర్తృత్వం గుర్తిస్తూ కొత్తవి తగిలించుకోకుండా జీవించే మెలకువ తెలుపుతున్నారు.

కాశీక్షేత్రం నివాసస్చ జాహ్నవీ చరణోదకం | గురుర్విశ్వేశ్వర సాక్షాత్ తారకం బ్రహ్మ నిశ్చయః ||

బట్టు శ్రీ రామకృష్ణ తనకు భగవంతునితో ఉన్న అనుభవాలు, సార్ తో పరిచయం, సార్ సాంగత్యం, సార్ సన్నిధి లో కల్గిన దివ్యానుభవాలు, సంస్కారాల్లో వచ్చిన మార్పులను గూర్చి ఇలా వివరిస్తున్నారు.

మాది దైవభక్తి కలిగిన కుటుంబ నేపథ్యం అవటం వల్లనూ, ఇంట్లో శ్రద్ధగా జరిగే పూజలు, పండుగలు, భగవత్ కథలు వినటం వల్లనూ, గుంటూరు నాజ్ సెంటర్ లోని ఆంజనేయ స్వామి గుళ్ళో వినే పురాణ కథల వల్లనూ, నాకు మొదటి నుండి భగవంతుడు ఉన్నాడన్న నమ్మకము, ఏ పని కైనా ఆయన మీద ఆధార పడ వచ్చునని మొక్కుకోవటం అలవాటు అయ్యాయి. ఇంకా మా నాన్నగారు (కీ.శే. సుబ్బారాయుడు గారు) నన్ను తరచూ గుంటూరులో శ్రీ రామకృష్ణ మఠం వారి సేవా సమితికి తీసుకెళ్లటం వల్ల నాకు తెలియకుండానే నా ఖాతాలో పుణ్యం జమ చేసారు. ఇంకా వివేకానందుని గూర్చి, బ్రహ్మచర్య విశిష్టత గూర్చి బోధించేవారు. కానీ, కాలేజీ చదువుల టైం లో చెత్త పుస్తకాలు, సినిమాలు ప్రభావం వలన అవి మరుగును పడ్డాయి.

B.Tech.3rd Yearలో నేను చేయని తప్పుకి (పరీక్షలో కాపీ కొట్టటం అనే) నిందారోపణ ఎదుర్కోవలసి రావడంతో బాగా disturb అయ్యి మనసులోనే భగవంతుని మీద నిష్ఠూరపడి తగవు లాడేవాడిని. అప్పుడు, నేను గతంలో అటువంటిదే పెద్ద తప్పిదం ఒకటి చేసి తప్పించు కున్నాననీ, దానికి శిక్షే ఈ నిందారోపణ అనీ శ్రీరామకృష్ణ ప్రభ సంచిక లో వచ్చిన ఒక కథ ద్వారా అవగాహన కలిగింది.


M.Tech. చేయటానికి R.E.C. Calicut లో చేరడం నా జీవితంలో పెద్ద టర్నింగ్ పాయింట్. అక్కడ రవికుమార్ గారు తన హాస్టల్ గదినే బాబా గుడిగా మార్చి వేసి, ప్రతి గురువారం సత్ సంగం జరిపి ప్రసాదాలు పెట్టటంతో పెద్దగా ఇంటరెస్ట్ లేకున్నా, casual గా వెళ్ళేవాడిని. అప్పుడే మొదటిసారిగా భరద్వాజ మాష్టరు గారి రచనలు చూడటం, బాబాని పిలుస్తే

పలుకుతాడు అని వినటం / కనటం జరిగింది. కానీ నాకు ప్రత్యేకంగా ఏ అవసరం లేదు (అనుకున్నాను) కనుక, శ్రీసాయి లీలామృతం కొని కూడా పక్కన పడేసాను. ఇంతలో నాకు టైఫాయిడ్ జ్వరం రావటం, దాదాపు ఇరవై రోజులు క్లాసులు వినకపోవడం, వెంటనే పరీక్షలు రావడంతో ఒక సబ్జెక్ట్ సరిగ్గా వ్రాయలేక పోయాను. అప్పుడు బాబాతో "నేను 3 సార్లు శ్రీ సాయి లీలామృతం పారాయణ చేస్తాను. కానీ pass చేయిస్తావా / fail చేయిస్తావా అనేది నీ ఇష్టం" అని చెప్పుకుని పారాయణ చేశాను. బాబా నాకు PASS అని మెసేజ్ ఇవ్వటం, నేను నిజంగానే pass అవ్వటం జరిగింది. దాంతో బాబా పిలిస్తే పలుకుతాడు, ఏమైనా చేయగలడు అని గట్టిగా గురి కుదిరింది.

తర్వాత I.I.T. Madras లో temporary job చేస్తూ, ఒక మంచి ఉద్యోగం కోసం ప్రయత్నంలో భాగంగా కొన్ని సాఫ్ట్ వేర్ కోర్సుల్లో చేరాను. అక్కడ పరిచయం అయిన ఒక అమ్మాయి పట్ల వ్యామోహం పెంచుకుని, దానికి ప్రేమ అని పేరు పెట్టుకుని ఆ ధ్యాసలోనే బ్రతికే వాడిని. అక్కడ గుంటూరులో మా కుటుంబ శ్రేయోభిలాషి, ఎన్నో సార్లు నాకు హోమియో మందులూ, guidance ఇచ్చి రక్షించిన వారు, అప్పటి లోనే ఎంతో గొప్ప ఆధ్యాత్మిక ప్రగతి సాధించిన శ్రీ భాస్కరరావు మాష్టరు గారు నా పరిస్థితి తెలుసుకుని, నన్ను పిలిపించి వద్దని వారించారు. కానీ, వారి గొప్పతనాన్ని, మంచితనాన్ని కూడా కాదని, నాకు బాబా పిలిస్తే పలుకుతాడు గనుక ఈ విషయంలో కూడా బాబానే సహాయం చేయమని శ్రీ సాయి లీలామృతం తెరిస్తే 'సోదర భావం వహించాలి' అనే మెసేజ్ వచ్చింది. కోరిక బలంగా వుండటం వల్ల ఇంకో రెండు సార్లు తెరిచినా అదే పేజి, అల్లాంటి మెసేజ్ 3 సార్లు వచ్చింది. దాంతో బాధపడి, మరింత పట్టుదలగా ఒకటైన వెంటనే ఒకటి వరుసగా 'శ్రీసాయి లీలామృతం' తెలుగు/ఇంగ్లీష్ పారాయణాలు (సుమారు 11-12 సార్లు), ఎట్లాగైనా సరే బాబా దగ్గర వరం పొందాలని తీవ్రంగా చేశాను. నిజానికి మనకి ఏది మంచిదో, ఏది కాదో మనకంటే ఎక్కువగా బాబాకే బాగా తెలుసు గనుక ఆ వ్యామోహం నుండి మెల్లగా నన్ను బయట పడేసారు. ఇప్పుడు ఆలోచిస్తే "ఎంతో ముఖ్యమైన నా M.Tech. రిజల్ట్స్ విషయాన్ని నీ ఇష్టం బాబా అని వదిలేసిన నేను, ఈ వ్యామోహం లో పడ్డప్పుడు మాత్రం నా కోరికే నెగ్గాలి అని పట్టుపట్టడం" ఎంతటి అజ్ఞానమో కదా. ఇది హాస్యాస్పదమే అయినా, మనలో ఎక్కువ మంది కోరికలు, శ్రద్ధలు, పట్టుదలలు ఇలాగే ఉంటాయని, కేవలం భగవంతుని కృప వల్ల మాత్రమే ఇటువంటి వాటి నుండి సులభంగా బయట పడవచ్చునని ఇప్పుడు అనిపిస్తోంది.

శ్రీ సాయి లీలామృతంలో వైద్యుల సుధాకర్ గారి మరదలు పెళ్లికి సంబంధించిన మ్రొక్కు, శ్రీ వెంకయ్య స్వామి వారి ఆశ్రమం వద్ద నిద్ర చేయటం మొ|| లీల చదివి "వెంకయ్య స్వామి అంటే, పెళ్ళిళ్ళు బాగా జరిపించే స్వామి" అని నా మనస్సులో ముద్ర పడింది. సుమారు 2000-2001 సం|| లో విద్యానగర్ వెళ్ళినప్పుడు, అక్కడ రవికుమార్ గారి ప్రోద్బలంతో మరి ఇద్దరు స్నేహితులతో కలిసి 'ఆంధ్ర శిరిడి' గా ఖ్యాతి గాంచిన గొలగమూడి దర్శించటం జరిగింది. అప్పుడే సాయిమాష్టర్ నిలయంలో దిగి స్వామి దర్శనం చేసుకుని, ఎవరో తీసుకెళ్లటం వల్ల శ్రీ సుబ్బరామయ్య సార్ వాళ్ళ ఇంటికి వెళ్ళి సార్ ని మొదటిసారిగా దర్శించాను. ఆ సమయంలో చుట్టూ పుస్తకాల కట్టల మధ్యలో సరిగా గాలి కూడా ఆడని ప్రదేశంలో సార్ కుర్చుని ఏదో వ్రాసుకుంటున్నారు. అక్కడ ఉండలేక పోవటమే గాక, మరీ పల్లెటూరి వాతావరణం అనిపించి గొలగమూడి అంటే కూడా అయిష్టమే ఏర్పడింది.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి


కానీ 2002 సం|| లో మా నాన్నగారు మా చెల్లెలికి పెళ్ళి సంబంధాలు చూడటం మొదలు పెట్టాక, ఒక సంబంధం విషయమై చెన్నై నుండి చీరాల రమ్మన్నారు. నేను దారిలో "పెళ్ళిళ్ళు జరిపించే స్వామి" అన్న విశ్వాసం తో గొలగమూడి వచ్చి స్వామిని దర్శించి ప్రార్థించి వెళ్ళటం, ఏ ఇబ్బంది లేకుండా ఆ సంబంధం కుదిరి, చక్కగా మా చెల్లి పెళ్లి జరిగింది. మరుసటి సం|| 2003 లో నాకు చెన్నై లోనే ఒక మంచి ఉద్యోగం రావటం, తర్వాత నా పెళ్లి సంబంధం విషయంలో కూడా స్వామిని దర్శించి, నాకు ఏది మంచిదో అది జరిగే టట్లు చేయమని ప్రార్థించి వెళ్ళటం, మొదటి సంబంధం ఖాయం అయ్యి వివాహం జరగటం, మ్రొక్కు తీర్చుకోవడానికి మేము గొలగమూడి వచ్చి నిద్ర చేయటం కూడా జరిగింది. పైన చెప్పిన రెండు అనుభవాలు విన్న నా స్నేహితుడు తనకి కూడా పెళ్లి కావాలి అనే కోరికతో గొలగమూడి వచ్చి విశ్వాసంతో స్వామిని, సార్ ని దర్శించటం, వెంటనే అతని పెళ్లి కూడా జరగటం స్వామి మహత్యానికి మరో ఉదాహరణ. అతడే 'అవధూత లీల' గ్రంధం తెచ్చి నాకు బహూకరించాడు.

2004 లో నా వైవాహిక జీవితంలో ఇబ్బందులు ఎదురైనప్పుడు కూడా స్వామి దగ్గరకే వచ్చి, ఈ పెళ్లి చేసింది నువ్వే గనుక, ఈ సమస్యకు పరిష్కారం కూడా నువ్వే చెప్పమని గొలగమూడి వచ్చినప్పుడు, సార్ చేస్తున్న సత్ సంగం లోని కొన్ని మాటలు నాకు సమాధానాలు గా తోచి, అట్లే ప్రొసీడ్ అయ్యి, రాజీ కుదుర్చుకుని తిరిగి సంసారం మొదలుపెట్టాను. ఈ అన్ని సంఘటనలు లోనూ ఏదో అవసరం వచ్చినప్పుడు మాత్రం ప్రార్థన చేయటం తప్ప, తర్వాత కృతజ్ఞతగా స్వామికి సేవ చేయాలని కానీ, తిరిగి స్వామిని దర్శనం చేసుకోవాలని కానీ అనిపించేది కాదు. కనుక తర్వాత చాలా కాలం వరకు గొలగమూడి వెళ్ళలేదు.

2007 లో మా అమ్మగారికి Dengue జ్వరం వచ్చి సీరియస్ అయ్యి హాస్పిటల్ లో అడ్మిట్ అవటంతో, దిక్కు తోచని పరిస్థితులలో దారిలో గొలగమూడి లో దిగి స్వామికి మ్రొక్కుకుని గుంటూరు వెళ్ళాను. మా అమ్మగారికి చక్కగా నయమవడంతో అప్పటి నుండి మ్రొక్కు ప్రకారం 3 నెలలకి ఒక్కసారి గొలగమూడి వచ్చి సాయి మాష్టర్ నిలయంలో నిద్ర చేయటం మొదలు పెట్టాను. ఆ కాలంలోనే శ్రీ సుబ్బరామయ్య సార్ ని దగ్గరగా చూడటం, అక్కడికి వచ్చే నా తోటి వారంతా సార్ చెప్పిన పనులు ఎంతో శ్రద్ధతో చేయడం చూసి నేను కూడా మెల్లగా ఆ పనుల్లో పాల్గొనేవాడిని. ముఖ్యంగా నా M.Tech. స్నేహితుడు ప్రసాద్ అత్యంత శ్రద్ధగా సార్ ఇచ్చే సూచనలు ఎంత క్లిష్టమైన పరిస్థితులలో కూడా చక్కగా పాటించడం (refer జనవరి 31 ఇ-మాగజిన్) చూసి ఆశ్చర్యము, సార్ పై గౌరవం కలిగాయి. అలానే ఒకసారి ఆరాధన టైములో అన్నదానం జరిగే చోటికి సార్ అతి సాధారణ దుస్తులు ధరించి రావడం చూసి, ఇంత పెద్ద వసతి కట్టించి, ఇంత అన్నదానం చేస్తూ, మరీ ఇంత నిరాడంబరంగా ఎలా ఉండ గాలిగారో అని మరింత గౌరవం పెరిగింది. ఆ తరుణంలో "కనీసం నెలకి ఒకసారైనా గొలగమూడి రాకుంటే ఎలాగ" అనే శివరత్నం ప్రోద్బలంతో, నగేష్ సార్ పట్ల చూపించే ప్రేమ, శ్రద్ధ, "గురువులు/మహాత్ములు భౌతికంగా ఉన్నప్పుడు అవకాశం వదులుకుని, తర్వాత ఏడిస్తే ఏం లాభం? కనుక తరచుగా సార్ దర్శనం, సేవ చేసుకోమనే" అతడి మాటలు, ఇంకా సురేష్, శేషు కృష్ణ మొ|| వారి అనుభవాలు, నన్ను సార్ గొప్పతనాన్ని గుర్తించేలా, సార్ పట్ల ఆకర్షితుణ్ణి అయ్యేలా చేసాయి.

అప్పటి నుండి దాదాపు ప్రతి నెలా సార్ దగ్గరికి వెళ్తున్నా... మిగతా వారిలాగా నేను ప్రేమగా, శ్రద్ధగా వెళ్ళటం లేదని బాధపడేవాడిని. ఈ విషయమై ఒకసారి సార్ ఒక్కరే ఆకుకూర కోసుకుంటూ ఉన్నప్పుడు, "సార్, . . . ప్రసాద్, నగేష్,మొ||


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

వారంతా ఎంతో ప్రేమగా, శ్రద్ధా భక్తులతో ఇక్కడికి వస్తున్నారు. నేను మాత్రం ఏదో మ్రొక్కుకున్నాను గనుక బలవంతంగా వస్తున్నాను కదా" అన్నప్పుడు సార్ "**నీకు శ్రద్ధ ఉందో లేదో, భక్తి ఉందో లేదో తర్వాత సంగతి. ముందు నువ్వు ఎలాగైనా ఇక్కడికి వస్తూ ఉంటే, మిగతాది స్వామి చూసుకుంటాడు**" అన్న మాటలు కేవలం నాకే గాక,మనందరికీ కూడా అభయంగా నిలుస్తాయి.

సార్ సాన్నిధ్యములో నాకు తెలియకుండానే నా బలహీనతలు ఎన్నో తుడిచిపెట్టుకుపోయాయి. నేను ఇది వరలో అధర్మం అని తెలిసీ నిగ్రహించలేని / నిగ్రహించాలి అనిపించని వ్యామోహాలను సైతం ఒక్కొక్కటిగా నరుక్కుంటూ వచ్చి, వాటి పరిధిని క్రమంగా ధర్మబద్ధంగా ఉండేలా కట్టడి చేసేసారు. ఇంకా షేర్ మార్కెట్, వాటి గురించి ఒకసారి నేనేదో చెబితే "అవన్నీ మన కెందుకయ్యా" అన్న ఒక్క మాటతో ఆ ధ్యాసే లేకుండా చేసారు. ఎప్పుడైనా నేను సార్ చెప్పిన దానికి వ్యతిరేకంగా చేయబోయినా, వెంటనే తగిన హెచ్చరికలు మనసులోనో, మరో విధంగా నో చేసేవారు. భగవంతుణ్ణి ఏదో ఒక అవసరానికి ప్రార్థించే మానసిక స్థితి నుండి, ఏ అవసరం లేకున్నా కేవలం ప్రేమగా శ్రద్ధా భక్తులతో సార్ ని, స్వామి లాంటి మహాత్ములని సేవించాలని, చక్కటి దైవీ గుణాలను అలవరచుకోవాలనే దృష్టి, ధ్యేయం కలిగించారు. అప్పుడప్పుడూ సార్ "ఏమిటి చెప్పు" అనేవారు. కానీ చాలావరకు నేను "ఏమి లేదని", కేవలం సార్ ని ఆనందంగా చూస్తూ ఉండే వాడిని.


ఒకసారి సార్ సాన్నిధ్యంలో మౌనంగా నామస్మరణ చేసుకుంటూ ఉండగా సార్ ప్రసాద్ ద్వారా "ఏమి కావాలి" అని అడిగించారు. అప్పుడు 3 కోరికలు 1) మా నాన్నగారికి శ్రీరామకృష్ణ పరమహంస అంటే ఇష్టం గనుక, వారికి ఎప్పటి నుండో చూడాలని ఉన్న 'బేలూర్ మఠం', ఇంకా పరమహంస నడ యాడిన ప్రదేశాలు చూపించాలని, 2) కుటుంబ సమస్య ఒకటి తీర్చమని, 3) చిన్నగా ఒక కారు కొనుక్కోవాలని ఉంది అనీ చెప్పుకున్నాను. సార్ మౌనంగా చూస్తూ ఊరుకున్నారు. అనతికాలంలోనే చిత్రంగా నేను నా తల్లిదండ్రులతో కలిసి కలకత్తా వెళ్ళి 'బేలూర్ మఠం' మొ|| ప్రదేశాలన్నీ చూసి రావటం, ఆ తర్వాత కొద్ది నెలలకు మా నాన్నగారు సిద్ధి పొందటం జరిగింది. అలాగే మా కుటుంబ సమస్య విషయంలో కూడా సర్వప్రేరణాధికారి అయిన సార్, మా ఆత్మీయుల మనసులు మార్చి, 2017లో నా కోరిక తీర్చారు. ఇక కారు కొనటానికి ముఖ్య ఇబ్బంది అయిన పార్కింగ్ సమస్య, ఆఫీస్ లో రేటింగ్ ఆధారిత sanction సమస్య తీర్చి కూడా, కారు కొనాలి అనే నా కోరిక అప్రస్తుతం అనిపించేలా చేసారు.

సార్ కృప వల్ల నాకు జరిగిన మరికొన్ని దివ్యానుభవాలు:

1) నాకు ఇది వరలో గ్యాస్ ట్రబుల్ చాలా ఎక్కువగా ఉండేది. ఎలా అంటే 5 నిముషాలు మాట్లాడటానికి త్రేపుల వల్ల దాదాపు పావుగంట పట్టేది. డాక్టర్లు పరీక్షించి ఏమి లేదు, కేవలం టెన్షన్ వల్ల అన్నారు. కానీ, బాధ మాత్రం తగ్గలేదు. ఒకసారి బ్రహ్మంగారి మఠం ఎదురుగా రూమ్స్ కట్టే పని చేసే టైములో సార్ దూరం నుండి నా అవస్థ గమనిస్తున్నారు. నేను మాత్రం ఆపకుండా నా పని చేస్తూనే ఉన్నాను. తర్వాత కొద్ది రోజులకే ఎటువంటి వైద్యమూ లేకుండా ఆ బాధ చాలావరకు తగ్గిపోయింది.



శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

2) బ్రహ్మంగారి మఠం దగ్గరే ఒకసారి పని చేస్తూ కింద పడితే, ప్రక్కటెముకలకు, కాలికి గాయాలయ్యాయి. ప్రసాద్ ఈ విషయం సార్ కి చెబితే "ఏమీ కాదులే" అన్నారంట. నేను కట్టు కట్టించుకుని, ఇంజక్షన్ చేయించుకుని సార్ వాళ్ళ ఇంటికి వెళితే, అమ్మగారు నొప్పిగా ఉందా అన్నారు. చిత్రంగా చూసుకుంటే ఎటువంటి నొప్పి లేదు.

3) నా నుదిటి మీద ఒక పెద్ద బొప్పి (lipoma) వచ్చి చూడటానికి కొంచెం అంద వికారంగా ఉండేది. నేను దాన్ని పట్టించుకోలేదు. కాని, సార్ అప్పుడప్పుడూ దాని గురించి ప్రస్తావించి, డాక్టర్ కి చుపించుకో మన్నారు. డాక్టర్ గారు చూసి ఆపరేషన్ చేస్తామన్నారు. సార్ అనుమతితో చక్కగా ఆపరేషన్ చేయించుకుని ఆ బొప్పి తొలగించుకున్నాను. నిజానికి ఇంజక్షన్ అంటేనే ఇష్టపడని నేను, ఆపరేషన్ థియేటర్ లో ధైర్యంగా ఉన్నా నంటే కేవలం సార్ చెప్పారు గనుకనే. ఆ సమయంలో నాకు రావలసిన ఏదో పెద్ద ఇబ్బందిని ఈ ఆపరేషన్ రూపంలో తొలగించారని నా విశ్వాసం.

4) ఆఫీస్ లో ఒకసారి సరైన రేటింగ్ రానందున కారు sanction అవదని బాధపడి, సార్ తో సెకండ్ హ్యాండ్ కారు కొను క్కుంటానంటే, సార్ 'ఏమి! వచ్చే సంవత్సరం రాదా' అన్నారు. నాకు ఏ మాత్రం నమ్మకం లేకపోయినా, మరుసటి సంవత్సరం చిత్రంగా double rating ఇచ్చారు.


5) ప్రమోషన్ కోసం ఇంటర్వ్యూకి వెళుతూ 'మీ ఇష్టం సార్' అని సార్ ని తలుచుకుని వెళితే వాళ్ళు "ఇప్పటికే నీకు ఆలస్యం చేసాం" అని వెంటనే ప్రమోషన్ ఇవ్వటం కేవలం సార్ కృపే. అలాగే కొత్తగా పెట్టిన డిజిటల్ టీం కోసం ఇంటర్వ్యూకి వెళుతూ కూడా 'మీ ఇష్టం సార్' అని వెళితే, నా కన్నా అర్హులు ఉన్నా కూడా నన్ను సెలెక్ట్ చేసుకున్నారు. అంతేగాక మరుసటి సంవత్సరం ఇంకో ప్రమోషన్ కూడా సార్ దయ వల ననే వచ్చింది.

6) ఒకసారి నేను గొలగమూడి లో ఉండగా, మా నానమ్మకు సీరియస్ గా ఉంది, నన్ను వెంటనే రమ్మని మా నాన్నగారు ఫోన్ చేస్తే అప్పటి ఇతర పరిస్థితులతో ఏమి చేయాలో తోచక సార్ ని అడిగితే 'నీవు పోబళ్ళేదులే" అన్నారు. అలాగే మా నానమ్మకు ఆరోగ్యం చేకూరి, తర్వాతికాలంలో శ్రీ రమణాశ్రమం కూడా దర్శించి వచ్చింది.

7) 2015 సం|| డిసెంబర్ మొదటి వారంలో వచ్చిన వరదల వల్ల చెన్నై చాలావరకు మునిగి పోయి మొత్తం అల్లకల్లోలం అయింది. ఎంతో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం కూడా జరిగింది. కొన్నిచోట్ల రెండో అంతస్తు వరకు కూడా మునిగిపోయి, పడవుల్లో, హెలికాప్టర్లలో బయటపడి ఊరు విడిచి పోయారు. గ్రౌండ్ ఫ్లోర్ లో ఉండే నేను డిసెంబర్ 2వ తెదీన మా ఇంటి వద్ద క్రమంగా పెరుగుతున్న వరద ఉధృతి, ఆగకుండా జోరుగా పడుతున్న వర్షం చూసి భయ మేసి, ఇంటిలో కెళ్ళి సార్ ని ప్రార్ధిస్తూ "సార్ నాకు భయమేస్తుంది. ఈ పరీక్ష ఇక చాలు. రక్షించండి" అని వేడుకున్నాను. మరుక్షణంలో అప్పటి వరకు అంత జోరుగా కురుస్తున్న వర్షం ఒక్కసారిగా తగ్గిపోయి చిన్నగా ఒక్కొక్క చినుకుగా పడ సాగింది. దాంతో సార్ నా ప్రార్ధన ఆలకించారని, రక్షిస్తున్నారని తెలిసి ధైర్యంగా ఉన్నాను. అలాగే మాకు ఏ ఇబ్బంది లేకుండా ఆ గండం గట్టెక్కాము.

8) ఒకసారి స్వప్నంలో సార్ నాకు అన్నం పెట్టినా, నేను తాత్సారం చేస్తూ చివరకు తినకుండానే ఆ కల పూర్తి అయ్యే సరికి తెగ బాధపడి, మరుసటి వారం గొలగమూడి వెళ్ళినప్పుడు సార్ కి చెప్పుకుని ఒక్కరే ఉన్నప్పుడు ప్రాధేయపడితే, సరే అన్నారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

9) ఒకసారి నేను ఉదయం వచ్చి సాయంత్రం వెళతానని అడిగితె సాయి మాష్టర్ నిలయంలో ఉన్న సార్ చిరకుగా "పో" అన్నారని, బాధపడి లోనికి వెళ్ళి స్వామివారి పటానికి చెప్పుకుంటే వెంటనే చిత్రంగా వేరే ఏ పని లేకనే సార్ తిరి గొచ్చి నాతో ప్రేమగా పలకరించి పంపించారు. అంటే సార్ కీ, స్వామికీ బేధం లేదన్న మాట.

10) ఒకసారి చెన్నైలో బుధవారం రాత్రి తొమ్మిది గంటలకు చూస్తే, మా ఇంటిలో మోటార్ ప్రాబ్లం వచ్చి నీరు ఎక్కట్లేదు. ఆ టైములో మెకానిక్ లు ఎవరూ రారు. వంక దొరికింది అని, రేపు తెల్లవారుజామున 4 గంటల లోగా రిపేర్ అవ్వకుంటే, నేను మొదలు పెట్టవలసిన 'అవధూతలీల' పారాయణ చేయను అనుకుంటే, చిత్రంగా మా ఎదురింటి శివకుమార్ గారు రాత్రి 11 గంటలకు వచ్చి airlock అయ్యింది అని చెప్పి దాన్ని సరి చేసారు. నా అశ్రద్ధ కు చిరాకు స్వామి ప్రేమకు ఆశ్చర్యం వేసాయి.

11) సార్ నాకే గాక మా బావ గారికి కూడా ఒక దివ్యనుభావాన్ని ఇచ్చారు. అయన దాదాపు 7-8 సంవత్సరాలు కడుపు నొప్పితో బాధ పడ్డారు. డాక్టర్లు ఎన్నో పరీక్షలు చేసి, ఏమి తేల్చలేకపోయారు. చివరికి చెన్నై వచ్చి ఒక పెద్ద హాస్పిటల్ లో చూపించుకున్నా ప్రయోజనం లేకపోయింది. చీరాల తిరుగు ప్రయాణంలో నాతో కలిసి గొలగమూడి వచ్చి స్వామిని దర్శించుకుని, బ్రహ్మంగారి మఠం దగ్గర కొంత సేపు curing పని కూడా చేసారు. భోజనానంతరం చీరాల బయల్దేరటానికి ఆటో కూడా పిలుచుకు వచ్చిన తరువాత, సార్ వెనక్కు పిలిపించి తన దగ్గర సుమారు అరగంట సేపు కూర్చో బెట్టుకుని ఇక వెళ్ళి రమ్మన్నారు. తరువాత కొద్ది రోజులకి మళ్లీ కడుపు నొప్పి వచినప్పుడు, గుంటూరులో ఒక హాస్పిటల్ లో చూపించు కోవడం, వెంటనే అవసరమైన ఆపరేషన్ చేయించుకుని (అప్పటివరకు ఎన్నోసార్లు డాక్టర్ల చుట్టు తిరిగినా కానిది) ఆ బాధ నుండి నివారణ అవటం చకచకా జరిగిపోయాయి. తరువాత ఉద్యోగంలో పదోన్నతి కూడా కేవలం సార్ కృపే అని నా నమ్మకం.

12) సార్ దగ్గరకు మనం ఎట్లా వెళ్లాం అన్న దాన్ని బట్టి సార్ ప్రవర్తన ఉండేది. కొంచెం శ్రద్ధగా పారాయణ, నామ స్మరణం చేసుకుంటూ వెళితే సార్ ప్రేమగా పలకరించేవారు. అదే casual గా, ఏదో మొక్కుబడిగా వెళితే సార్ మీది ఏ ఊరు అని అడిగేవారు. "**వాళ్ళుండే దాన్ని బట్టి కదయ్యా మనముండేది**" అనేది సార్ వద్ద ఎన్నో సార్లు ప్రత్యక్ష అనుభవం.


13) సార్ అప్పుడూ, ఇప్పుడూ, ఎప్పుడూ మన వెన్నంటే ఉన్నారని, మన తప్పులు సరిదిద్దుతూ ఉంటారని తెలిపే ఈ మధ్యనే జరిగిన ఒక సంఘటన చెప్పి ముగిస్తాను. 2018 ఫిబ్రవరి లో నగేష్ కొన్ని సార్ వ్రాసిన లెటర్స్ 3 పేజీలు ఇచ్చి టైపు చేసి పెట్టమన్నాడు. నేను ఒప్పుకుని కూడా చెప్పిన తేది తర్వాత కూడా ఆ పని పూర్తి చేయలేదు. ఆ రోజు రాత్రి కలలో నా సగం మీసం తీసేసినట్లున్న నా ముఖం అద్దంలో రెండు సార్లు చూపించారు. దాంతో సార్ చేసిన హెచ్చరిక అర్ధమై, మరు రోజు వెంటనే ఆ టైపింగ్ పని పూర్తి చేసి పంపించాను.

నా జీవిత విధానాన్ని, ఆలోచనలను సంస్కరిస్తూ, అవసరమైన దివ్యానుభవాలను కూడా ప్రసాదిస్తూ, గొలగమూడి లో వారి, స్వామి వారి దర్శన ఆలంబనను కూడా అనుగ్రహించి, అదేశ పుర్వాకం గా ఆచరింప చేసిన సార్ కు కృతజ్ఞతగా నడిపించమని ప్రార్థిస్తూ

బట్టు శ్రీ రామ కృష్ణ

---


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

## సార్ లెటర్లు

గొలగమూడి

24-04-1997

Dear Rajkumar!

శ్రీ స్వామివారి ఆశీస్సులు సదా నీకుండాలని ప్రార్థిస్తూ పె. సుబ్బరామయ్య వ్రాయడం. నీ letter చేరింది. శుభం, చక్కగా ఉద్యోగం చేస్తూ అది భగవంతుని సేవగా భావించి చేయి.

అహం వైశ్వానరో భూత్వా – అనే శ్లోకంలో (భగవద్గీత) ప్రాణులందరి ఆకలిని నేనై, వారు భుజించు నాలుగు రకముల ఆహారమును జీర్ణము చేయుచున్నాము అని చెబుతారు. గనుక మనము సంపాదించేది ఎందుకు? ఆకలిని తృప్తి చేయుటకు, అంటే ఆ పరమాత్మను సేవించుటకు అని అర్ధము. కనుక మనం చేసే ప్రతిపని ఆకలి కొరకే ? గనుక పరమాత్మ సేవయే అవుతుంది. మన భావం ప్రధానం అన్నమాట. “కష్టపడి పనిచేయి, దేవుని నామం ఉచ్చరించు” ఇది శ్రీసాయినాధుని ఆజ్ఞ. నిత్యం హృదయ పూర్వక పూజ, పారాయణ చేసుకుంటూ సిటిలో అడ్డ తిరుగుళ్ళు మానివేస్తె బోలెడంత టైం కలిసి వస్తుంది. వీలున్నప్పుడంతా చార్మినార్ ఏరియాలోని గౌళిపుర గాంధిబొమ్మ దగ్గర బోరింగ్ శ్రావణకుమార్ గారి ఇంటిలోని శ్రీ శ్రీ నాంపల్లిబాబాగారి సన్నిధిలో సాధ్యమైనంత సేపు గడుపు. Holiday రోజు అన్ని ప్రోగ్రాములు మానుకొని శ్రీ శ్రీ నాంపల్లిబాబాగారి సన్నిధి వదలకుండా కూర్చోవటం అలవాటు చేసుకో. సాయినాధుడు నిన్ను కరుణించి Hyderabad పంపారు. శ్రీ శ్రీ నాంపల్లిబాబాగారి వంటి మహాత్ముల సన్నిధి అందరికి లభించదు. ఆ సన్నిధి సద్వినియోగం చేసుకో. “నిప్పు దగ్గర కూర్చొని నా గుడ్డల తడి ఆరబెట్టమని ప్రార్థించనక్కర లేకుండానే తడి ఆరిపోతుంది. అట్లాగే మహనీయుల ప్రత్యక్ష సాన్నిధ్యంలో కూర్చున్న మాత్రాన మన సాధనతో నిర్మూలించుకోలేని దుష్ట సంస్కారాలు వాటంతట అవే కడిగి వెయబడతాయి అని పుజ్య శ్రీ భరద్వాజ మాస్టారు చెప్పారు. అందుకే నన్ను శ్రీ వెంకయ్యస్వామి వారి సన్నిధి వదిలి పెట్టవద్దని పదేపదే చెప్పారు. గనుక నీవు ప్రస్తుతం శ్రీనాంపల్లిబాబాగారిని వదిలి పెట్టవద్దు. వీలుంటే ఆ ప్రాంతంలో రూమ్ తీసుకొని ఉంటే నిత్యం వారి సన్నిధి లభిస్తుంది.

ప్రకృతి ప్రకాశ్, ప్రకృతి వైద్యశాల, బేగంపేట, హైదరాబాద్

హైదరాబాదులో నీవుండే ఏరియాలో ప్రకృతివైద్యశాల

శ్రీ స్వామి వారి భక్తుల కొరకు వెతకవద్దు, వారికై వారే పరిచయం అవుతారు. శ్రీ నాంపల్లిబాబాగారే నీకు సర్వస్వం అనుకో. మాస్టర్ గారు 1979 లో చెప్పిన మాటలు 16-04-97 సాయిబాబా పత్రికలో వేస్తారు. అది చదువుకో, నీకు సాయిబాబా పత్రిక రాకుంటే కష్టములోనైనా సంవత్సర చందాకట్టి సాయిబాబా పత్రిక తెప్పించుకో. అన్ని పత్రికలూ దాచిపెట్టు. అవి వెలకట్టలేని ఆణి ముత్యాలు. మాస్టర్ గారి చరిత్ర రిలీజ్ అయింది. హైదరాబాదు కూడా వస్తాయి.

చింతా లక్ష్మినారాయణ, 5-1/10, 6 NewMaruthiNagar, Kothapet, హైదరాబాద్ – 500035. వీరు మన దమ్మపేట శ్రీరామశాస్త్రి, లక్ష్మక్కగారి బంధువు. వీరిని కలుసుకో. నీవు ఎక్కడ వున్న నిత్యం ½ గంట పిల్లలతోనైనా సత్సంగం చేస్తుండు. Rolling stone gathers no mass. తిరుగలికి ఏమి అంటుకోదు అని సామెత ఉంది. తిరిగినందున ఏమీ ప్రయోజనం లేదు. లోకం నుండి పకడ్బందీగా బయటపడి మన

డ్యూటీ పూజ, పారాయణ, సత్సంగం. శ్రీ నాంపల్లి బాబాగారి సన్నిధిలో నీ కాలం సద్వినియోగం చేసుకో. మనం మన శ్వాసలు ఆగిపోయాక ఏమీ చేయలేము. ఆగకముందే ఏమైనా చేయగలిగింది. లెటర్ వ్రాస్తుండు. నీ సందేహాలకు జవాబు వ్రాస్తుంటాను. ప్రతి జాబులోఅడ్రస్సు వ్రాయి.

ఆశీస్సులతో

పె. సుబ్బరామయ్య

---

ఓం

గొలగమూడి,

30-5-05.

Dear Sai!


ఈ రోజు ప్రపంచమంతా అంధకార బందు రంగా ఎంతో దుఃఖములో మునిగి ఉంది. ఒకవైపు తాము చేసే పనులన్నీ తమకు సుఖ సంతోషాలను తెచ్చిపెడతాయని తలంచి వారు ఆ పనుల ద్వారా దుఃఖాన్నే తెచ్చుకుంటున్నారు. రోగాలద్వారా, నష్టాలద్వారా, వ్యాజ్యాలద్వారా, దొంగతనాలద్వారా నష్టంకలిగినప్పుడు అలాంటి నష్టం కలిగించినవారే తమ ధుఃఖానికి కారణమని మొత్తుకుంటారుగానీ వాళ్ళు చేసిన ఖర్మలే అందుకు కారణమని ఏమాత్రమూ తలంచరుగదా. ఒక కాంట్రాక్టరు లక్షలు కోట్లు సంపాదిస్తున్నాడు. ఎట్లా సంపాదిస్తున్నాడు? కేవలం సత్యం ధర్మం తప్పినడుచుకొని మాత్రమే. పదిమందికి ఉపయోగపడే రోడ్డు వెయ్యమంటే, ఇంజనీర్లకు లంచాలిచ్చి రోడ్డు అధ్వాన్నంగా వేస్తున్నాడు. అలా ఆర్జించిన ధనం ధుఃఖంకల్గించకఏమి చేస్తుంది?

శ్రీ స్వామివారు బోధించిన సత్యం, ధర్మం, సంపన్నత్వం, సాధారణత్వం, సద్గురుసేవ ఎంత గొప్ప పచ్చి సత్యాలో కదా. అందరూ ధర్మం తప్పి సుఖ సంతోషాలు పొందాలని చూస్తారు. కానీ ఆ వచ్చిన సుఖ సంతోషాలు చూస్తుండగానే దుఃఖాలవుతున్నాయి. టీచర్ పాఠం చెప్పడు, విద్యార్థి చదవడు, డాక్టరు తన వృత్తిలో నైపుణ్యము కొరకు శ్రమించి చదవడు, పేషెంటు మందు సేవించకుండానే ఆరోగ్యము పొందాలని చూస్తాడు. ఎంతోమంది ఆధ్యాత్మికత పేపరు పేరుతో ధనమార్జిస్తున్నారు. ఆధ్యాత్మికత గోరంత కూడా ఆ పేపరులో కనిపించదు. ఎవరి ధర్మం వారు త్రికరణశుద్ధిగా ఆచరిస్తే వారికి కలిగేదంతా ఆనందమే. అలా ధర్మాచరణ చెయ్యాలంటే, ఆనందం అనేది బాహ్యంగా వస్తువుల నుండి రాదు, అది మన అంతరంగాలలోనే ఉంది, అది మనం పొందాలంటే ఇష్టం-అయిష్టం సమూలంగా పోవాలి. ఇష్టాయిష్టాలు పోవడం అంటే భగవంతుడు మనకు ఇచ్చిన పని నూటికి నూరుపాళ్ళు శ్రద్ధగా ఆచరించడమొక్కటే మార్గం. భగవంతుడు నీకనుగ్రహించిన పని చదువు - PhD. దానిని నీవు ఇష్టాయిష్టాలు లేకుండా, అది నీ ధర్మంగా భావించి సాధిస్తే, తరుగులేని ఆనందం, శాంతి లభిస్తాయి.

శ్రీ స్వామివారి ఆశీస్సులతో,

పె. సుబ్బరామయ్య


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

**సార్ సందేశం**

సాధనంటే నైవేద్యాలు,కర్పూరహారతులు, పూలమాలలు కాదు.


నీవు నిజమైన సాధకుడుగా నిలవాలని నా ఆశ. అంతే కాని కష్ట సుఖాలకు బెంబేలెత్తే బేలవు కాకూడదు. పదిమందికినీడ నిచ్చేవృక్షంగా మనం రూపు దాల్చాలి కానీ పదిమందిని యాచించేవారం కాకూడదు. మరలామరలా శ్రీ మాష్టారి రచనలు చదువు. పారాయణలుఅని తొందర పడవద్దు. సత్యం హృదయ గతం చేయమని శ్రీ మాష్టారినిప్రార్థించు. ఆయన నిత్య సత్యుడై నిరంతరంమనలను కనిపెట్టి నడుపుతూ సరైన సమాధానం ఇచ్చేందుకు రెడీగా ఉన్నారు. ఆ అసమాన సద్గురుమూర్తి ఆదేశాలు స్వీకరించి నడచుకునేటట్లు మన బుద్ధినిమలచమనిప్రార్థించు.

---

## సంపాదకీయం : మహాత్ముల సన్నిధి ప్రభావము

శ్రీ భరద్వాజ మాస్టారు శ్రీ సాయి లీలామృతం ముందుమాటలో మహాత్ముల దర్శనము, ఆశీస్సులు సద్గురు కృప పొందటానికి ముఖ్య సాధన మని చెబుతారు. అలానే మాష్టారి ప్రవచనాలలో "జ్ఞాని యొక్క సన్నిధిలో శక్తి ఎప్పుడు వెలుగు వలే ప్రవహిస్తూనే ఉంటుంది. అయితే మనం తలుపు తీస్తే వెలుతురు వచ్చే రీతి మన ఆలోచనలు, చింతలు మానితే దాని ప్రభావం గుర్తింపు కలుగుతుంది" అని "అది జరుగుటకు physical presence ఎంతో దోహదం చేస్తుందని " చెబుతారు. సాయి లీలామృతం లో సాయినాధుడు సమాధి అనంతరం మొదటి నెల రోజున దర్శన మిచ్చి "నాకు మానస పూజ చేయి" అని చెప్పినది కాని "మహనీయుల నిర్యాణానంతరం వారి శరీరం పవిత్రమయిన దేనా" అన్న ప్రశ్నకు శ్రీ మాస్టర్ పరి ప్రశ్నలో "ఒక శుభ సమయంలో ప్రాణ ప్రతిష్ఠ చేసిన విగ్రహం భగవత్ రూపం అయి శక్తివంతమవుతుందని శాస్త్రం చెబుతుంటే, జీవితాంతం అణువణువు భగవత్ ధ్యానంతో పవిత్రమై, వారనుభవించిన భగవదైక్యంతో పరమ పావనమైన మహనీయుల సమాధులు, చిరకాలం శక్తివంతాలు అవటంలో ఆశ్చర్యమేమున్నది" అన్న జవాబు కానీ మహాత్ముల సమాధి అనంతరం, వారి సన్నిధి ఎంతటి ప్రభావవంతమైనదో తెలుపుతాయి. శ్రీ స్వామి, సాయి, మాష్టారు సమాధి అనంతరం లీల లన్ని వీటికి నిదర్శనాలు. ఈ విషయానికి చరమ వ్యాక్యాలుగా శ్రీ మాష్టారు ప్రవచనాలలో ధర్మాచరణకు, సద్గురు అనుగ్రహానికి విడదీయరాని సంబంధం ఉంది అని వివరిస్తూ శ్రీ సాయినాధుడు నానాచందోర్కరును "తద్విద్ధి ప్రణపాతేన" శ్లోక వివరణ హృదయగతం చేసుకోమన్న హెచ్చరిక సద్గురు సన్నిధి వల్ల ఆయన ఎదురుగా అక్కడ ఉన్నారన్న గుర్తు వల్ల సహజంగా చేసే చేత, మాట్లాడే మాట అన్ని సమన్వయ మవుతూ, వివేక, వైరాగ్యాలు, ధర్మా చరణ, ధర్మ బద్ధమైన అర్ధ కామాలు, మోక్షము కూడా సహజంగా ("చమట పట్టించటానికి గాలి తగలకుండా తలుపులన్నీ మూసేసి ఉన్న రూమ్ లో కూర్చుండ బెట్టినంత" సహజంగా) సిద్ధిస్తాయి అని తెలుపుతారు. అల్లానే శ్రీ సార్ కు "నిప్పు వద్ద కూర్చుని బట్టల తడి ఆరమని చెప్పనవసరం లేని రీతి మహాత్ముల సన్నిధిలో మన ప్రయత్నంలో నిర్మూలించుకోలేని బలహీనతలు సైతం సులభంగా రాలి పోతాయని" సాధ్యమైనంత సమయం (స్వామి) వారి సన్నిధిలో గడపమని తెలుపుతారు. అట్టి సన్నిధి లభించని సమయంలో ద్విగుణికరించిన శ్రద్ధతో చరిత్ర పారాయణ ధర్మాచరణ హృదయ పూర్వక ప్రార్థనలతో నిరంతరం గడిపితే హృదయం పరిశుద్ధమై


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి


నామదారకునికి సిద్ధ యోగి లభించిన రీతి మహాత్ముల దర్శన, సాంగత్యాలు, ఆశీస్సులు వాటికి అవే సిద్ధిస్తాయి అని శ్రీ గురు చరిత్రలో తెలుపుతారు.

సాయినాధుని సమాధి దర్శనం అనుభూతి అనంతరం శ్రీ మాస్టారు జీవిత పర్యంతం మహాత్ముల దర్శన సాంగత్యం కొరకై ఎంతగా పరతపించారో అదే ముఖ్య సాధనగా ఎలా ఆచరించి చూపించారో స్మరిద్దాము. శ్రీ సాయి నాధుని సమాధి వద్ద అనుభవం తర్వాత తరచు సంవత్సరానికి కనీసం రెండు సార్లు అయిన (ఆ కాలంలో) షిరిడి వెళ్ళి సాయి సమాధి వద్ద వీలైనంత కాలం గడపటం, భక్తుల అనుభవాల సేకరణ , 18 సం|| సాయి పిచ్చి పట్టినట్లు చేసానని మాస్టారు చెబుతారు. అలానే శ్రీ జిల్లెండ్లమూడి అమ్మా, శ్రీ పాకలపాటి  గురువుగారు, శ్రీ చీరాల స్వామి, శ్రీ ఆనందమయి  అమ్మా, శ్రీ చివటం అమ్మ, శ్రీ వెంకయ్య స్వామి, శ్రీ రాఖాడి బాబా ఇలా ఎందరో మహాత్ముల సన్నిధి ని దర్శించి వీలైనంత సమయం గడపటానికి ఎంతటి వ్యయ, ప్రయాసలను ఓర్చా రో ఎంతటి శరీర శ్రమ, ధన, సుఖ త్యాగాని కైన సిద్దమై నారో వారి వారి చరిత్రల లో మనం గుర్తించ వచ్చు. శ్రీ మాస్టారు వాచా బోధించిన, ఆచరించి చూపిన ఈ ఉత్తమ ఆచరణ మనకు మార్గ దర్శకం.

అదే రీతి శ్రీ సుబ్బరామయ్య సార్ కు శ్రీ మాస్టారు పరిచయం అయినప్పటి నుండి శ్రీ మాస్టారి సన్నిధి కై ప్రతి శని, ఆది వారాలు ఎన్నో ఇబ్బందులకు ఓర్చి వెళ్ళేవారు. శ్రీ సార్ ఇంట్లో ఉండే 6-8 మందికి సార్  టీచర్ గా వచ్చే కొద్ది వేతనమే ఆధారమై నా దానిసే అవసరాలకు మాత్రమే వెచ్చించుచు కూడా  (అమ్మా గారి సహకారం కుడా ఉండటం వల్ల) ప్రతి శని, ఆది  వారాలు శ్రీ మాస్టారి సన్నిధి కోసం కలిచేడు నుండి ఒంగోలు వెళ్ళి సద్వినియోగం చేసు కొనేవారు. శ్రీ మాస్టారి ఆదేశంపై శ్రీ వెంకయ్య స్వామి వారి ని దర్శించి వారి వద్ద అనుభవం పొందాక శ్రీ మాస్టారి సందేశం అనుసరించి సాధ్యమైన సమయం అంతా స్వామి సన్నిధి లో ఉండేవారు. స్వామి సన్నిధి లభ్యం కానప్పుడు శ్రద్ధతో  కూడిన నామస్మరణ తో ధునికి చిన్న చిన్న కట్టెలు ఏరి సమకూర్చే సాధన చేస్తూ తన హృదయాన్ని స్వామి సన్నిధి అనుభవించుటకు పరిశుద్ధం చేసుకునే వారు. నామ స్మరణ మరపు వల్ల ఆగిపోతే అంత దూరం వెనక్కు నడచి,  చేసే వారని చెప్పారు. శ్రీ మాస్టారు చెప్పినట్లు తన చింతలు, ఆలోచనలు అనే నూనె పూసుకున్న వానికి స్వామి సన్నిధి కూడా లోనికి జోచ్చనట్లు , దానిని తొలగించు కొనే విశ్వ ప్రయత్నం చేస్తూనే అది లభ్యమైనప్పుడు పూర్ణ సన్నిధి అనుభవించి సద్వినియోగం చేసుకొన్నారు.

జీవన విధానం సాధనలో ఒక భాగం కావాలి, జీవితంలో సాధన ఒక భాగం కాదు అని శ్రీ మాస్టారు అన్నట్లు సార్ జీవన విధానంలో స్వామి చింతకు దోహదం కాని అన్నింటినీ మాస్టారు సాంగత్యం కు వచ్చిన కొద్ది సం|| లోనే మార్చు కొన్నారు. గొర్రెల్ల వ్యవహార , అంగడి, స్కూల్ టీచర్ లతో అనవసరపు చర్చలు మొదలుగునవి ఎంతటి త్యాగం శ్రద్ధ లతో ఆచరించారో మనం గుర్తించ వచ్చు. (నాకు తెలిసిన మాస్టారు లో కొంత వివరణ చూడవచ్చు). తన సమయమంతా సత్సంగం, ధర్మాచరణ మహాత్ముల దర్శన సాంగత్యానికి మాత్రమే వెచ్చించడం గమనార్హం. ఈ రీతి సమయము , తను మన ధనము  పూర్తిగా సద్గురు పరం చేసారు. కనుకనే శ్రీ స్వామి వారి నుండి “గొలగమూడి లో రాత్రికి నివాసం” ద్వారా స్వామి సన్నిధి , “నీ అన్నం  నీవు తిను” అన్న దివ్యా దేశాలుసాయి


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి


నాధుని నుండి “ఉప్పు, పులుపు, కారం వద్దు” అన్న నియమ పాలన ఆదేశం పొంది ఉత్తమంగా ఆచరించి గురు సేవలో సార్థకం కాగలిగారు.

గొలగమూడి నివాసం కై కలిచేడు లో (ఆ కాలంలోనే కట్టుకున్న ) మిద్దె ఇంటిని అతి తక్కువ ధరకు అమ్మివేయటం, కొన్ని సంవత్సరాల పాటు గొలగమూడి నిద్ర 4గం -6 గం సమాధి సేవ, 6 గం కు సైకిల్ పై గొలగమూడి నుండి నెల్లూరు ప్రయాణం, కలిచేడు 50km బస్సులో వెళ్ళి ఉద్యోగ నిర్వహణ, సాయంత్రం మరల నెల్లూరు (కొన్ని నెలలు ఒంగోలు to నెల్లూరు) తరువాత (అర్ధ) రాత్రి సైకిల్ పై 10km అడవి బాట గొలగమూడి రాక ఇలా (అవిశ్రాంతంగా శ్రమ పడటం). స్వామి సన్నిధిని రోజు కొద్ది గంటలైనా అనుభవించుటకు సార్ పడిన ఈ శ్రమకు నియమ పాలన యే కాక శ్రీ స్వామి వారి సన్నిధి యొక్క గొప్పదనం శ్రీ సార్ కు హృదయ గతం కావటమే కారణం.

ఈ సాధనలో భాగంగా పిల్లల భవిష్యత్తు బాధ్యత కై స్వామి పై ఆధారపడుతూ, ఇతరుల మాటలు కు, పరిస్థితులకు చలించలేదు. అమ్మగారి సహకారం తో గొలగమూడి లో నివాసం ఆరంభించిన కొత్తలో పొయ్యి లలో పాములు పడుకోనేవి. నీటికై, నిత్య కృత్యాలకు అవసరాలకై కుడా ఎంతో ఇబ్బందులు పడవలసి వచ్చినా సార్ కాని, అమ్మగారు కాని చలించక స్వామి పై ఆధారపడటం వారికి స్వామి పై, స్వామి సన్నిధి పై గల విశ్వాసాన్ని తెలుపుతుంది. ఆ శరణా గతి నిదర్శనమే గురు స్తుతి లోని లెక్క లేనన్ని అనుభవాలు. ఇల్లు సైతం లేని ఆ సమయం లో స్వామి వారి కృప వల్ల ఒక మట్టి గోడల ఇల్లు కట్టి దానినే స్వామి సేవకుల, భక్తుల స్టోర్ రూమ్ చేసారు. గోడలకు పెట్టిన బట్టల పై చెదలు పూర్తిగా ఆక్రమించిన ఏమీ పెరవ లేదు! స్వామి కృప ను సందేహించ లేదు. సన్నిధి ని విడవలేదు. పైగా ఆ సమయంలోనే సమాధి పూజ, పుస్తక రచన గా మాస్టారి మంచిమాట, స్వామి సమాధి అనంతరం లీలలు సేకరించి చిన్న చిన్న పుస్తకాలు గాను అందించారు. మాస్టారు వ్రాసిన ధ్యాన యోగ సర్వస్వం వ్రాత పతి గా వ్రాసుకొని సత్సంగం తోను కాలం సద్వినియోగం చేసుకున్నారు.

స్వామి సన్నిధిలో తరువాత మిద్దె ఇల్లు కట్టుకోవడానికి స్థలం లభిస్తే తనకు నివాసమే కాక స్వామి కృప తో స్వామి భక్తులకు ఆవాసం కుడా ఏర్పరిచారు. ఈ ప్రయత్నానికి సహకారంగా (పునాది) బేస్ పెద్ద బండ పడే లా చేసి స్వామి తన కృపను తెలిపారు. సార్ వేసిన సాయి మాస్టర్ నిలయం లోని బావిలోనూ, బ్రహ్మం గారి మఠం వద్ద బోర్ లో మంచి నీరు పుష్కలంగా వచ్చేట్లు చేసారు (చుట్టు ప్రక్కల ఇబ్బంది అయినా). ఎన్ని ఇబ్బంధులనూ లెక్క చేయక స్వామి సన్నిధి లోనే ఉంటూ, అనుభూతులు-ఆచరణకు ఆలవాలమైన వారి సాంగత్యాన్ని ఎందరో ఉత్సాహ వంతులు, ఆర్తులు అయిన భక్తులకు ఆసరా గా ఏర్పరిచారు. సమాధి పూజ ను చాలా సంవత్సరాలు నిర్వహించి తరువాత తన పై నింద మోపి నా స్వామి సేవకు దూరమయ్యా మను కో లేదు. ఏ మాత్రం బాధ పడలేదు! నిజమైన స్వామి సేవ అంటే వారి సన్నిధి లో physical గా ఉండటమే కాదని, మానసిక సంస్కరణ అని మన హృదయం పై లెక్కలేని మలిన సంస్కారాలలో, ఆలోచనలలో, భావాలతో ఏర్పరచుకున్న పేడా తట్టను, తైల ధార వంటి వారి సేవ, సాంగత్యాలతో ఛేధించడ మనే వారి వివరణలకు ఆచరణ పూర్వక నిదర్శనం గాను నిలిచారు. నిష్కామ కర్మ, సేవ అంటే స్వామి ని ఆశ్రయించడమంటే అక్కడే ఉండి విమర్శలు చేస్తూ, వింటూ, నియమ పాలన లేక, ఇతరుల మెప్పులతో జీవితం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

వెళ్ళు టుచ్చటం కాదని జ్ఞానేశ్వర్ మహారాజ్ ఇచ్చిన వివరణ లా ఆచరణ, మానశిక పరిణితి సాధించాలనే వారి మాష్టారు కిచ్చిన సందేశాన్ని నిరంతర కృషి తో ఆచరించి చూపారు. మహాత్ముల సన్నిధి సద్వినియోగం చేసుకునే మార్గంలో మనకు ప్రత్యక్ష ఆలంబనగా నిలిచారు.

స్వామి సన్నిధి విలువను ఇంతగా గుర్తించి సార్ధకం చేసుకోవటమే కాక, ఎన్నో చిన్న పుస్తకాలలో అచ్చటి స్వామి సమాధి విలువ ను నిదర్శన పూర్వ కంగా ఎందరికో గుర్తింప చేయటమే కాక, ఉత్తమంగా సద్వినియోగం చేసుకోవటానికి అవధూత లీలలో, మాష్టారిపంథాను అనుసరించి, సూచనలు, దీక్ష చేసే వారికి ఉండ వలసిన జాగ్రత్తలు చెప్పి ఎందరి చేతనో ఆచరింప చేసారు.


తమ జీవితాలను సార్ధకం చేయదలచు కొనే ధ్యేయం గల మిలిటరీ స్వామి వంటి కొందరికి స్వామి సన్నిధి విలువ తెలిపి చివరివరకు స్వామి సన్నిధిలో ఉండే ఆస్కారం కల్పించి వారి ఉద్దరణకు తోడ్పడ్డారు. ఈ మిలిటరి స్వామి మిలిటరీ లో కెర్నల్ గా జాబు చేసి రిటైర్ అయ్యాక, ఎంతో ప్రయోజకులైన పిల్లలున్నా వారి వద్ద ఉండక తను భగవంతుని పై ఆధారపడ తా నని చెప్పి శ్రీ వెంకయ్య స్వామి దివ్యా దేశం పై గొలగమూడి వచ్చారు. కాని అచ్చట సరి అయిన నివాసం దొరకక ఎన్నో సం|| ఎన్నో ఇబ్బందులు పడ్డారు. గొలగమూడి వదలి వెళ్ళి పోదా మనుకున్న ప్రతీ సారి శ్రీ సార్ ఏదో మార్గం సూచిస్తూ స్వామి సన్నిధి గొప్పదనం మరలా గుర్తుచేస్తూ చివరకు సాయి మాస్టర్ నిలయంలో నే ఒక రూమ్ ఇచ్చి వారి చివరి దాస వరకూ స్వామి ని అంటి పెట్టుకొని ఉండేలా సహకరించారు. వీరు చివరి క్షణంలో ధ్యానం చేస్తూ ధ్యానంలో సునాయాసంగా పరమపదించారు. ఇది వారికి స్వామి అనుగ్రహం.

అల్లానే ఎందరో భక్తులకు స్వామి కృప కలిగే ముఖ్య సులభ మార్గం తరచు గొలగమూడి దర్శన, సేవ అని దగ్గర లోని గొలగమూడి "ఆంధ్ర షిరిడి" అని సూచించి చేసేలా పరిస్థితులు సైతం కల్పించి చేయించారు. దమ్మపేట లక్ష్మి గారికి స్వామి కృప కల్గే మార్గం అడిగితే నెల నెల గొలగమూడి రావటం అని సూచించటం కాని, శివ రత్నం కు గొలగమూడి లో సాయి మాస్టర్ నిలయంలోనే ఉండి సేవించుకొని, ఆరోగ్యం పొంది ఉద్యోగం లో, జీవితం లో స్థిర పడటానికి సార్ సహకారం కాని, సాయి, నగేష్, ప్రసాద్ లకు తరచు చాల కాలం నెలకు నాల్గు సార్లు సైతం గొలగమూడి దర్శనం, సార్ సాంగత్యం తో ఉన్నతి లేదా సంస్కరణ తీసుకు రావటం కాని, సాయికి గొలగమూడి లో సంవత్సర పర్యంతం ఉండటానికి సార్ ఇంటినే మలచి ఇవ్వటం, వేణు గోపాల్ గారికి ఇల్లు గోలగమూడి లో ఏర్పరచు కొని స్థిరపడే సూచన, సహకారం కాని, వెంకటేశ్వర్ల గారికి వారి అమ్మ గారి చివరి దశలో అతని ఆర్ధిక పరిస్థితి నిలదొక్కుకునే అవకాశం కల్పిస్తూనే గొలగమూడి లో స్థిరపడే సదవకాశం కల్పించి స్వామి సేవ చేసుకునే ఆస్కారం కల్పించటం కాని, మరెందరి కో స్వామి సన్నిధి విలువను తెలిపి ఉండే అవకాశం, ప్రోత్సాహం కల్పించి వారి ఉన్నతి కి సహకారం కల్పించటం కాని సార్ స్వామి సేవ గా ఆచరించి మన ఆచరణకై చూస్తున్నారు!

--- ఇట్లు, మీ సాయి



శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

---

1 అవధూత లీల – (భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి వారి జీవిత చరిత్ర) 40 రూ॥
2 అవధూత లీల (ఇంగ్లీషు) Avadhuta Leela in English 30 రూ॥
3 అవధూత లీల (తమిళం) Avadhuta Leela in Tamil 50 రూ॥
4 అవధూత బోధామృతం - శ్రీ స్వామివారి బోధలు 15 రూ॥
5 శ్రీ స్వామి సన్నిధి – శ్రీ స్వామి వారితో వారి సేవకుల అనుభవాలు 15 రూ॥
6 భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి (ఇంగ్లీషు, చిన్నది) Bhagavan Sri Venkayya Swami(small)5 రూ॥
7 శ్రీ వెంకయ్యస్వామి (తమిళం, చిన్నది) Sri Venkayya Swami in Tamil (Small Book) 5 రూ॥
8 గురుస్తుతి 7 రూ॥
9 చూచి నేర్చుకో 8 రూ॥
10 శ్రీ మాస్టారుగారి బోధామృతం
(నాకు తెలిసిన మాస్టారు(1,2భాగములు)-శ్రీ మాస్టారి మంచిమాట) 40 రూ॥
11 శ్రీ ధునివాలాదాదా చరిత్ర 15 రూ॥
12 శ్రీ శివనేశన్ స్వామీజీ దివ్యచరితము 12 రూ॥
13 శ్రీ బాలా రంగమ్మబాబుగారి దివ్యచరితము 8 రూ॥
14 శ్రీమాధవదాసుగారి దివ్యచరిత్ర 4 రూ॥
15 శ్రీ పూండి స్వామి వారి దివ్యచరిత్ర 15 రూ॥
16 శ్రీ యంత్ర దర్గాస్వామి వారి దివ్యచరిత్ర 5 రూ॥
17 శ్రీ సరోపా గారి జీవిత చరిత్ర 2 రూ॥
18 వార్తాలాపము 150 రూ॥
19 దైవం మానుష రూపేణ (దర్గాస్వామి చరిత్ర) 30 రూ॥
20 శ్రీ నాంపల్లిబాబా గారి దివ్యలీలలు 7 రూ॥
21 శ్రీ వెంకయ్యస్వామి అరతులు 5 రూ॥
22. శ్రీ శ్రీ శ్రీ వల్ల మస్తాన్‌బాబా గారి దివ్యలీలలు 4 రూ॥

## 1 రూపాయి పుస్తకములు

1. శ్రీ వెంకయ్యస్వామి పూజ
2. శ్రీ స్వామివారి భజన పాటలు
3. నమ్మలేని నిప్పు సత్యాలు
4. నమ్మినవారికి సొమ్ము - నమ్ముకుంటే దుమ్ము
5. స్మృతిమాత్ర ప్రసన్నాయ నమః
6. స్మృతి రహిత ప్రసన్నాయ నమః
7. సర్వ సమర్థుడు
8. వెన్నెలపూలు – శ్రీ వెంకయ్యస్వామి దివ్యత్వం
9. దివ్యలీలలు
10. బోధ యజ్ఞాయనమః
11. ధర్మమూర్తి
12. పిలిచిన పలికే దైవం
13. శ్రీ స్వామికృప
14. మానబోధ
15. వాళ్ళు వుండేదాన్ని ఇళ్ళ కదయ్యా మనముండేది!
16. స్వామి అనుగ్రహము
17. మాస్టరుగారి సత్సంగము
18. అమృత వాక్కులు
19. మృత్యువుపై భువన విజయము
20. శ్రీ భరద్వాజగారితో భక్తుల అనుభవాలు
21. శుద్ధ చైతన్యమే తానైన పూజ్య శ్రీ భరద్వాజ మాస్టారు గారు
22. శ్రీ మాస్టరు చూపిన సాయి మార్గం
23. శ్రీ దర్గాస్వామి వారి చరిత్ర – 2వ భాగము
24. శివుని ఆజ్ఞ
25. శ్రీ మాయి అమ్మ
26. శ్రీ కృష్ణయ్య స్వామి దివ్య చరిత్ర